REGD. NO. M. 3152 25—7—52 శుక్రవారం

# కాంగ్రెస్-కృషికార్ సమైక్యతకు రాజాజీ కృషి?

## ఈ బాధ్యతను ఆంధ్రనాయకులు రాజాజీపై వుంచారట

## కేంద్రంలో కె. సి. రెడ్డి ద్వారా కృషి

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 30 |
|---|---|---|

కేంద్రంలోను, దక్షిణ రాష్ట్రాలలోను కమ్యూనిస్టుల శక్తి పెరుగుతూ వుండటం హెచ్చుతున్నకొద్దీ, కమ్యూనిస్టు వ్యతిరేక, జాతీయ ప్రజాతంత్ర శక్తుల సమీకరణావశ్యకతను రాష్ట్ర, కేంద్ర నాయకులు గుర్తించనారంభించారు. కమ్యూనిస్టు విప్లవకారులను ఇతర ప్రజాతంత్రశక్తుల నుంచి వేరుచేయుటకు, అవిచ్ఛిన్న ప్రజాస్వామిక శక్తులను సంఘటితపరచుటకు ప్రయత్నములు జరుగుతున్నాయి. ఢిల్లీలో సోషలిస్టుల, ఇతర నాయకుల్లో కొందరి కృషితో ఏర్పడిన 'ఆసియా దేశాల స్వాతంత్ర్యరక్షణసమితి' వారు ఈ అవసరాన్ని గురించి పెద్దయెత్తున ప్రచారం ప్రారంభించారు.

ఈ రాష్ట్రాలలో......కమ్యూనిస్టు ప్రమాదం కొస్తోందన్నా ఒక రూపం దాల్చింది. దక్షిణాది రాష్ట్రాలైన హైదరాబాద్, మద్రాసు, తిరువాన్కూరు కొచ్చిన్‌లలో! కాని తిరువాన్కూరు-కొచ్చిన్ స్టేటులో అక్కడి నాయకుల పక్షాలఫలితంగా విచ్ఛిన్నమవటంతో కమ్యూనిస్టులు ఏకాకులైపోయ్యారు. హైదరాబాద్‌లో రెండు జిల్లాలలో మాత్రమే కమ్యూనిస్టులు బలంగా వున్నారు. అక్కడ ప్రభుత్వ ప్రచారం ద్వారా, కాంగ్రెసు ప్రజాస్వామ్యదయాన్ని మాత్ర గొనుటకు తగ్గవైన ఉద్యమాలను విస్మరించి కృషి చేస్తున్నారు. కాగా యింకా మిగిలి వున్నది మద్రాసు రాష్ట్రమే! ఇక్కడ కూడా కమ్యూనిస్టు వర్గాలను ఇతరులనుంచి వేరుచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రజా పార్టీ సోషలిస్టుపార్టీతో పొత్తు కుదుర్చుకోవటంతో ప్రకాశంపేర కమ్యూనిస్టులకు లభించిన నైతిక పలుకుబడి కొంతగా సన్నగిల్లింది. ప్రకాశం నుండి ప్రగతి, కార్వేటినగరం వగైరాల రాజ నామాలతో ప్రకాశంపేరుతో కమ్యూనిస్టుల రాజకీయ కుయుక్తులు వెల్లడై ప్రజలను ఆలోచింపచేస్తూ కనువిప్పయింది.

శ్రీ ప్రకాశం, తెన్నేటి విశ్వనాథంగారల లాంటి ఇతర ప్రముఖులుకూడ ఈ అవసరాన్ని గుర్తించగల సమయం ఆసన్నమౌగాక యని ప్రజాపార్టీలోని అధిక సంఖ్యాకులు

● 8వ పేజీలో

## సుప్రీంకోర్టు తీర్పు: రైతుల ఆందోళన

'రుక్కుపాటి తేభూమి' అనేది ఈ దేశంలో అనాది ఆచారంగా అంగీకరించబడిన ధర్మము. పూర్వకాలంలో హిందూ, మహమ్మదీయ పరిపాలకులుగూడా యీ హక్కునుగుర్తించి, భూమిపైవచ్చు ఆదాయంలో 'రాజభాగం' క్రింద శిస్తు వసూలు చేసుకున్నారే గాని సాగుచేస్తున్న రైతుల భూమిహక్కును భంగపరస్తూ ఇనాం రిజిష్టర్లలో మార్పులుచేస్తూండ, 1869 ఇనాముల చట్టమును ప్యాసుచేసి, ప్రభుత్వము - ఇనాముదారుల మధ్య జరిగిన సెటిల్మెంటు భూమి సాగుచేస్తున్న ఇనాం రైతులభూమి హక్కు లేవిధంగను భంగపరచదని పునర్ఘాటించబడింది.

జమీందారు కేవలం శిస్తు వసూలుచేసే యేజంటు అయినప్పుడు జమీందారులనుండి గ్రాంటులు పొందిన యినాందార్లూ అంతే! ప్రథమ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా 1937-39 లో రాజాజీ యీ విషయమును శాసనసభలో ప్రకటించారు. వాస్తవమిట్లుండ పిమ్మటవచ్చిన రివిన్యూమంత్రులు జమీందార్ల యినాందారులయెడ ఉదారత్వం చూపుతూ,

# ఇనాం రైతుల హక్కులను తక్షణం భద్రపరచవలెను! ★

## ప్రభుత్వానికి 45 శాసనసభ్యుల సంతకాలతో నివేదిక

భూమిపై రైతులకుగల హక్కును కదల్చలేదు. పర్మనెంటు సెటిల్మెంటు అనంతరం, 1802 సం|| 28వ రెగ్యులేషన్‌లోని అసందిగ్ధపదప్రయోగమును ఆధారంగా తీసుకొని, జమీందారులు భూమిపైకూడ తమకు హక్కు వున్నదనిముందు కవచ్చేసరికి, అప్పటి ప్రభుత్వంపై రెగ్యులేషన్ వివరిస్తూ భూమిని సాగుచేస్తున్న రైతులకు భూమిపైగల హక్కును భంగంకల్గించటం తమ అభిమతంగాదని స్పష్టీకరించి, రైతుల హక్కులను కాపాడబరచింది. ఇనాముల విషయంలోను యిలాంటి సంఘటనే ఒకటి జరిగింది. భూమి

ఇనాం రైతులను కష్టాలపాలేయుటం శోచనీయం.

ప్రథమ కాంగ్రెస్ ప్రభుత్వకాలంలో ఇనాములవిషయమై ప్రత్యేక బిల్లు తీసుకరాదలచునని హామీ యిచ్చారు. తర్వాతవచ్చిన కాంగ్రెసు రివిన్యూమంత్రి శ్రీ వెంకటాద్రిగారు అన్ని ఇనాములకు అన్వయించేట్లుగా జమీందారీ రద్దుబిల్లు ప్రవేశపెట్టి, చిట్టచివరకు 1936 ఇనాములను మినహాయించారు.

ఈవిధంగా 1936 ఇనాములు మినహా 1908 చట్టములోని సెక్షన్ 3 (2) d మరియు ఆలక్రిందవచ్చే యినాములన్నీ 1948 ఎస్టేట్ల ఎబాలిషన్ చట్టం సెక్షన్ 2 (7) ప్రకారం ఇనాం ఎస్టేట్లుగా పరిగణింపబడినాయి. ఈసందర్భములో మరొక్క విషయం గమనార్హం. అన్ని రకములయిన యినాములకున్నూ, యేవిధమైన విచక్షణాలేకుండా, 1947 శిస్తు తగ్గింపు చట్టము అన్వయింపచేయబడింది.

ఈ పరిస్థితులలో ఇటీవల మద్రాస్ హైకోర్టు చేసిన కొన్ని తీర్పులు (1) 63 మెం లా జర్నల్ పేజి 809, (2) 63 లా జర్నల్ పేజి 921. (3) A. I. R. మద్రాస్, పేజి 224, ఇనాం రైతుల భూమి సాగుహక్కును పునాదులతో కదల్చివేస్తున్నాయి. మరియూ న్యాయమూర్తిసంబంధమైన 'బుగాపుధారం' విషయంలో సుప్రీం కోర్టు యిచ్చినతీర్పు (65 లా జర్నల్ పేజి 98) యీవిషయమై 1949 ప్రివికౌన్సిల్ తీర్పును నిరుపయోగపరచుటేగాక, కల్లోలింపులు లేవలేసింది. వీటన్నింటికీతోడు 22 ఏప్రిల్‌న మద్రాస్ హైకోర్టువారిచ్చిన తీర్పు (క్లుప్తంగా 64 లా జర్నల్ పేజి 42) 1947 రెంటు రిడక్షన్ చట్టం ఇనాంరైతులకు కల్గిస్తున్న సౌకర్యాలను కూడ తొలగించివేస్తున్నది.

కావున ఇనాంరైతులకు కాపుదల కల్గించాలంటే, ప్రభుత్వం యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి, పర్మనెంటుగా కాని, టెంపరరీగాగాని సెటిల్ అయిన జమీందారీలు, యినాంగ్రామాలన్నింటికీన్నీ అన్వయించేట్లుగా ఎస్టేటు ల్యాండు ఆక్టు 1908, 1936, 1948 లను సవరించాలె.

అద్వయింకేనాలన హయాంలో, ఇనాంల విషయమై యేర్పడిన చిక్కులను అప్పట్లో (1945) ఎస్టేటు ల్యాండు ఆక్టులోని సెక్షన్ 3 (2) d కి అవసరమైన సవరణ తెచ్చి రైతులకు రక్షణకల్పించింది. ఈవిషయంలో తర్వాత వచ్చిన ప్రజాప్రభుత్వాలే ముందైనచర్యలు గైకొనకుండుట విచారకరం.

కావున గత రెండు తరాలుగా కోర్టుల తీర్పులవల్ల కంటాలపాలైన ఇనాం రైతుల భూమిసాగుహక్కు, రెంటు రిడక్షన్ విషయాలలో తక్షణం రక్షణకల్గించాలె. కోర్టు కేసులు తప్పకుండా వస్తున్న ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యూనల్ తీర్పులు, జిల్లాలలోని సెటిల్మెంటు ఆఫీసర్ల నిర్ణయాలు రైతుల సాగుహక్కును భంగపరుస్తున్నాయి. పిటి

● 8వ పేజీలో

## నందికొండవైపు ఖోస్లా కమిటీ మొగ్గు?

* * *

8 తేది బెజవాడ రామచంద్రారెడ్డిగారు పార్లమెంటు సభ్యులు, నూతక్కి రామయ్య (కృష్ణజిల్లా), బి. రాజగోపాలరావు (శ్రీకాకుళం), రామయ్యచౌదరి (నరసారావుపేట), ఈశ్వరరెడ్డి (కడప) గార్లతో ఖోస్లాగారిని కలుసుకొని కృష్ణానీటి వినియోగం విషయం సంప్రతించిరి.

అంకా తమరిపోర్టు పూర్తిగాలేదని, రెండుమూడు వారాలలో ప్రభుత్వానికి అందజేయగలమని, కృష్ణానదీనీటిని దక్షిణదేశమునకు త్వరలో వినియోగింపచేయుటకు తను త్వరపడుతున్నానని, నందికొండ విషయం ఎక్కువ నమ్మకం వుంచవచ్చునని ఖోస్లా రాయబారవర్గ సభ్యులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

ధర తగ్గింపు: ధాన్యానికికాదు

ఎక్కువపంటకు అవసరమైన ఎముకలపొడి ధర తగ్గించాము. ఏడకారు కేసరిపగైరా పైర్లకు భలే సహాయకారి. ~~రూ 28-0-0~~

తగ్గింపుధర 224 పౌన్లు బస్తా 1-కి (గోతాముతోసహా) 25-0-0

[ సెల్పుబాక్సు ప్రత్యేకం ]

[illegible]

ది ఆంధ్రా బోన్‌మీల్ ఫెర్టిలైసర్ కో.,

కొవ్వూరు - R. S. & (P. O)

# చిన్నా పెద్దా భేదం లేకుండా అందరికీ కొద్దిపాటి కొత్త ఆస్తులు !

## ప్రభుత్వ కీలకస్థానాల్లో కమ్యూనిస్టులు

నవచైనాలో అందరూ దాదాపు ఒకే రకమైన యూనిఫారాలు ధరిస్తారు. మంత్రికి, దఫేదారుకు, కుమస్తాకు అందరికీ ఒకేలాంటి దుస్తులు; వారి వారి హోదాలను గుర్తింపు చేసే బాడ్జీలు లేవు. ముఖపరిచయాన్ని బట్టి ఫలానా వారు ఫలానా హోదాలో వున్నారని తెలుసుకోవలసిందే గాని, వేష భాషాదుల్లో గాని, దుస్తుల్లో గాని తారతమ్యాలు గాని లేవు.

'హాంగ్‌చౌ'లో మదాం సన్ యట్ సేన్ సతి మాకు ఆతిథ్యమిచ్చింది. ఆమె సంవత్సరాలకొద్దీ అనుభవాలను ఆమె చిరునవ్వుతో స్వీకరించినట్లు కనిపిస్తుంది. ఆమె ముఖంలో నవ్వు చెక్కు చెదరని సౌందర్యం ఉజ్జ్వలమైన, శాశ్వతమైన నవచైనా మాతృత్వం స్ఫురిస్తుంది. మదాం సన్ ముఖంలో ఆమె వ్యక్తిత్వం కన్పిస్తుంది. ఆమె ఎప్పుడైనా భారతదేశం రావచ్చు సుమా! చైనీయుల సామాజికాభ్యుదయ నిర్మాణ కార్యకలాపాలలో వహిస్తున్న మహోన్నత పాత్రను మాలో ఒకరు శ్లాఘించగా, భారత మహిళల పాత్రను ఆమె కొనియాడింది. కాని అంతర్జాతీయ మాతృత్వం అది. పరిచయం చేసుకుంటే యిదేమిటి? చైనా ప్రభుత్వ ఉపాధ్యక్షుల ఆర్డరులో కమ్యూనిస్టేతరులు ముగ్గురు. ఆ ముగ్గురిలో మదాం సన్ ఒకరు. ఆరోగ్య కారణాల వల్ల ఆమె ప్రభుత్వ విధులను పెద్దగా నిర్వర్తించ లేకుండా వుంది.

ఆమె గదిలోని చిత్రాలలో ఆమె భర్త చియాంగ్ కంపెనీ మరొక సిన్ పురుషుడుగా చిత్రించే వ్యంగ్య చిత్రమొకటున్నది. ఆమె దృష్టి ఆవైపుకు ఆకర్షింపజేయగా ప్రక్కనే వున్న మార్క్స్, ఎంగెల్స్, మావో, చూటేల పటాలపైగూడా దృష్టి మరలింది. ధర్మపత్నీ యిట్ సేన్ బొమ్మ వయిదావుంచలేదు. అంటే నవచైనా ప్రభుత్వపరిపాలనలో ఆమెకుగల గౌరవప్రతిపత్తులకే నిదర్శనమన్నట్లుంది.

భారత కళాప్రదర్శనం ప్రారంభిస్తూ ఆమె ఒక చక్కని ఉపన్యాసం గావించింది. మాటలను తూచి తూచి వాడి, పదం పొల్లుపోకుండా, ఉత్తరాది దక్షిణాది చైనీ యాభాషలు రెంటితో కలిపి సొగసుగా ఉపన్యసించింది. పండిట్ కన్నా రేడు ఇచ్చిన విందు సందర్భంలో జరిగిన భారత నృత్య కళాప్రదర్శనము నత్యంత శ్రద్ధతో తిలకించింది. మదాంతో పాటు కమ్యూనిస్టేతర విస్తృత బృందానికి అధ్యక్షుడైన లీ చీ-షేన్-చైనా డెమోక్రాటిక్ లీగ్ అధ్యక్షుడు చంగ్-లాన్ గారలు ఇద్దరు ప్రభుత్వంలోని కమ్యూనిస్టేతర ఉపాధ్యక్షులు. కమ్యూనిస్టు ఉపాధ్యక్షులు ముగ్గురు చూ-టే, లీ షావో-చీ; కౌ-కాంగ్ అను వారలు. చూ-టే సామాన్యులైన గురుశిష్యుంటాడు. పార్టీ సిద్ధాంతాల విషయంలోను అన్నిటికన్నా లీ షావో-చి ప్రముఖపాత్రధారి. మావో తర్వాత నైపుణ్యం కల్గిన పార్టీలో చెప్పుకో దగినది లీ యొక్క సిద్ధాంత చాతుర్యమే. మావో త్సే-టుంగ్ తరువాత లీ కూడా నృత్యం చేయగలడు. కౌ-కాంగ్ నిష్కృష్టమైన వ్యక్తి. మత ప్రచారకుల పట్టుదలతో పార్టీ ప్రచారం చేస్తూ, అది విధి నిర్వర్తనగా దక్ష దనింపుకొంటాడు. ఈశాన్య చైనా ప్రభుత్వ అధిపతిగా కొరియాను కనుకున్నగ వుంటాడీయన.

చీరంద దరంబదె పారిశ్రామికంగలవాడు

---

## నా చైనా యాత్ర

### 3

**శ్రీ యం. చలపతిరావు**

'నేషనల్ హెరాల్డు' సంపాదకుడు, లక్నో

---

పెకింగ్ మేయర్ పెంగ్-చెన్. అవినీతి నిర్మూలన ఉద్యమ నిర్వాహకుల అగ్రనేత పెంగ్! గొప్ప మార్క్సిస్టు విజ్ఞుడు. షాంఘైలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ వార్షిక సమావేశంలో ఆయన గావించిన ప్రసంగమే ఆయన విజ్ఞాన వికాసమునకు నిదర్శనం. మార్క్సిజం, లెనినిజములు, మావో. మన ప్రత్యేక ఆయనకు కొట్టినపిండి.

కమ్యూనిస్టు కర్నూలొందరిని ప్రభుత్వస్థానాలలో నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని పకడ్బందీగా సాగిస్తున్నారు. పీపుల్సు ఆర్మీకి, పీపుల్సు దళాలకు అధిపతి కేడాగారే కారణాన యిది అత్యంత సులభమైంది.

కమ్యూనిస్టుసేనల చీఫ్-ఆఫ్-స్టాఫ్ జనరల్ చౌ యంగ్‌ను కాంటన్‌లో కలుసుకున్నాము. జరాక్ వ్యక్తిత్వం యుద్ధ కాలంలో, చైనాను కల్లోల జనపాలన్ సిద్ధాంతాను కొను యుద్ధరంగంలో కలుసుకున్న వ్యక్తిత్వాన్ని జ్ఞాపకం చేశాడు. కొమింటాంగ్ సైన్యాలపై కమ్యూనిస్టులు విజయాన్ని సాధించారీ చౌ యంగ్.

డెమోక్రాటిక్ ఉపప్రధాని కమ్యూనిస్టేతర విద్యా, విజ్ఞాన, శిల్ప సంఘంలో మంచి గౌరవ స్థానములు పొందినవాడు. చైనా సేనల్ కమిటీ (పార్లమెంటు) మాకిచ్చిన విందు సమయంలో, మాకు ఆతిథ్యమిచ్చిన ప్రముఖుడీయనే. ఇండియా-చైనా స్నేహం దండిని ప్రారంభోత్సవంగా చేస్తూ ఆయన చేసిన ప్రసంగం అమోఘమైంది. భోగలాలసత్వమును విలాసములను కొంతగా కట్టిపెట్టుకొనిదయిన, సామాన్య జనుల కష్టసుఖములకు యితోధిక ప్రాధాన్యత యివ్వాలంటాడీయన.

చైనీయ ప్రధాన న్యాయమూర్తి షెన్-చూన్-జూ. వయస్సు 70 సంవత్సరాలు. ఈ వృద్ధాప్యంలో కొత్త భావాలు నేర్చుకుంటున్నాడాయన. సామాన్యుడుగ ప్రతివారితోను కలిసి మెలిసి తిరుగుతాడు. న్యాయశాఖ, ఆరోగ్యశాఖలకు ఆదర్శమంత్రులు. విజ్ఞాన వ్యవహారాలమంత్రి పీకో-యూ పింగ్ చిన్న కథలు వ్రాయటంలో నేర్పరి.

ఈయనకథ అన్నీ యూరప్ దేశాలలో గర్వమూ అయిపాయింకాద. ఈయన ఇంకొకచ్చో విఖ్యాత చైనీస్ నటుడు మేలాన్‌ఫ్యాంగ్ వృత్తము చైనీయ పెయింటర్, టాగూర్ మిత్రుడీయని వారు ఫీ-హా-మేలను కలుసుకున్నాం.

ఫ్యాంగ్ వయస్సు 60 సంవత్సరాలయినా, 25 సంవత్సరాల వయస్సు పాత్రలు అత్యంత లాఘవంగా నిర్వహించుతాడు. కుమారాకారాభుమంత్రిణి మదాం జంగ్-పెంగ్, చైనీయ ప్రతినా డైరక్టరు ఫూ-ధి-ఫ్యాంగ్, విదేశాంగశాఖలో ఆసియావ్యవహారాల డైరక్టరు చెన్, విదేశాంగ ఉపమంత్రి ఫ్యాంగ్-హాన్-ఫూ ప్రభృతులందరిని మరువలేము. విదేశీ డైరక్టర్ చౌ మారియా తిలకించిన కలకత్తాలో కూడా మా వెంటనే వచ్చాడు కిత కరుకై తిరిగాడు.

---

## నపుంసక తైలం

అంగపరములు బలహీనత చెంది చిన్నదైన, తగ్గి యధాప్రకారమై పూర్తి సౌఖ్యమును నిందుటకు 45 ఏండ్ల ప్రఖ్యాతి చెందినది. 1 సీసా రు 10|- కల్యాన్ వి. పి. రు 1/-. ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నంసన్స్ మెడికల్‌హాల్

మలకపేటబిల్డింగ్స్, హైదరాబాద్-దక్కన్

---



